# జై హనుమాన్



**దామరగిద్ద, నవభూమి,:** హనుమాన్ జయంతి ఉత్సవాలు జిల్లా వ్యా ప్తంగా ఆంజనేయస్వామి దేవాలయాల్లో శనివారం ఘనంగా జరిగాయి. శోభాయాత్రలో జైశ్రీరా మ్, జైహనుమాన్ నామస్మరణ మారుమోగింది. ఉదయం వేళ ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు, డోలారోహణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పేట మూల హనుమాన్ దేవాలయంలో ఆలయ అర్చకుడు బళ్లారి శ్రీపతి, భక్త బృందం ఆధ్వర్యంలో డోలారోహణం నిర్వహించారు. అనంతరం భ క్త బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ హరి నారాయణ భట్టడ్ ప్రారంభించి, మాట్లాడారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు సతీష్ పాలాది ప్రసాద వితరణ చేపట్టారు. గొడుగేరి అభయాంజనేయ స్వామి దేవాలయం, బాలాజీ మందిర్‌లలో ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. పళ్ల ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద యువ ఫ్రెండ్స్ సభ్యులు ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేప ట్టారు. పళ్ల మూల హనుమాన్ జాతరోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారి పల్లకీసేవ, పుర వీధుల గుండా భజన సంకీర్తన కొనసాగింది. సాయంత్రం యువతకు రెట్టపట్ల పోటీలు నిర్వహించారు. సుభాష్‌రోడ్ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి డోలారోహణం, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదం, అన్నదానం చేపట్టారు. అశోక్‌నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ, భజరంగ్‌దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఉసిర్ల ఆంజనేయస్వామి ఆలయం ముందు రాజ్‌కుమార్‌రెడ్డి రూ.లక్షా 25 వేలతో ధ్వజస్తంభం ఏర్పాటుచేసి, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అలాగే, స్థానిక సాయివిజయ కాలనీలో శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ గీత విశ్వనాథ్ ఇంట్లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో రామోత్సవ ముగింపు కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. సీతారాముల చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భజన సంకీర్తనలు ఆలపించారు. అంతకు ముందు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు మాట్లాడారు. అదేవిధంగా, పేట మండలంలోని బోయిన్ పల్లి గ్రామంలో ఆంజనేయ స్వామికి వెండి కవచధారణ చేశారు. సాయంత్రం పల్లకీసేవ నిర్వహించారు. మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి ఆలయం, చెరువుకట్ట ఆంజనేయస్వామి ఆలయం, బాలాంజనేయస్వామి ఆలయంతో పా టు వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం ఐదు గంటలకు వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీన గర్, నందినీనగర్, యాదవనగర్, బ్రాహ్మణవాడి, నేతాజీనగర్, పాతబజారు, గాంధీచౌక్, ఆజాద్ నగర్ చౌరస్తా మీదుగా పడమటి ఆంజనేయ స్వామి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నాయ కులు పాల్గొన్నారు. ఊట్కూర్ మండలం పగిడిమారి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మారెడ్డి, బిజ్వార్ ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణయ్య, సభ్యులు పాల్గొన్నారు. కోస్గి పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర శనివారం సాయంత్రం కనుల పండువగా సాగింది. ఎస్సీ కాలనీ నుంచి ప్రారంభమైన శోభా యాత్ర రామాలయం, శివాజీ కూడలి మీదుగా తిమ్మన్నబావి శివాంజనేయస్వామి ఆలయం వరకు సాగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరికల్‌లో శనివారం సాయంత్రం విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై అలంకరించి గ్రామ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. భజన సంకీర్తనలతో, జైశ్రీరామ్, జైహనుమాన్ నినాదాలతో మరికల్ పట్టణం మార్మోగింది. గ్రామస్థులు పెద్దఎత్తున తరలివచ్చి శోభాయాత్రలో పాల్గొన్నారు. మాగనూరు మండలం వర్కూరు, గురవులింగంపల్లి గ్రామాల్లో ఆంజనేయస్వామి మూల విరాట్‌కు పురోహితులు విశేష పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామస్థులు స్వామివారికి గండజ్యోతి, నైవేద్యం సమర్పించారు. లక్ష్మి నరసింహస్వామి దేవాలయం నుంచి హను మాన్ చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. మాజీ సర్పంచు రాజు, మధుసూదన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, వాకిటి శ్రీనివాసులు తదితరులున్నారు. దామరగిద్ద మండల కేంద్రంలో దాత వన్నడ వెంకటప్ప నూతనంగా నిర్మాణం చేసిన బయలు హనుమాన్ ఆలయంలో ఉదయం నుంచి మ ధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు, హెూమాలు జరిగాయి. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కానుకుర్తి, క్యాతన్‌పల్లి, దామరగిద్ద మండల కేంద్రంలో ప్రధాన రోడ్ల గుండా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.




# నవభూమి

## పాలమూరు

అనుబంధం

14 ఏప్రిల్,2025 సోమవారం పేజిలు:3

www.epaper.navabhoomi.in


# వైభవంగా హనుమాన్ జయంతి



**జడ్చర్ల, నవభూమి, :** హనుమాన్ జయంతిని పట్టణంలో పలు ఆలయాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. బండమీదిపల్లి, వీరన్నపేట, అప్పన్నపల్లి, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం, ఏనుగొండ, గిర్నిగడ్డ ఆంజనేయ స్వామి ఆలయాల్లో, సాంబ శివాలయంలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో వేకువజామును స్వామి వారికి పంచామృతాభిషేకాలతో అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పట్టణంలోని 3వ వార్డు అప్పన్నపల్లి ఆంజనేయ స్వామి ఆలయం, అంబభవాని ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయ స్వామి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అప్పన్నపల్లి ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ముస్లింలు ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. ముడా చైర్మన్ లక్ష్మన్‌యాదవ్, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్, నాయకులు మనోహర్, శివశంకర్, మాజీ కౌన్సిలర్ రామాంజనేయులు, హరిబాబు, రామకృష్ణ, శేఖర్, ఆలయ వ్యవస్థాపక అ?ధ్యక్షుడు అభిమన్యురావు, బాండేకర్ విశ్వనాథ్, విజయ్‌కుమార్, పరాంకర్, లక్ష్మీనారాయణ, పతంగి పాల్గొన్నారు. దేవరకద్ర, కౌకుంట్ల, గండీడ్, కోయిలకొండ మండలం ఖాజీపూర్, నల్లవెల్లి, ఆచార్యపూర్, అనంతాపూర్, కోయిలకొండ గ్రామాల్లో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజల అనంతరం పల్లకీ సేవ నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆది ఆంజనేయస్వామికి ఫల పంచామృత అభిషేకంతో పాటు 1008 తమల పాకులతో అర్చన నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. భూత్పూర్, నవాబ్‌పేట, రాజాపూర్, మిడ్జిల్, హన్వాడ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో ఆంజనేయస్వామి ఆలయాల ప్రత్యేక పూజలతో పాటు హనుమాన్ చాలిస పటించారు. మూసాపేట, అడ్డాకుల మండల కేంద్రంతో ఆయా గ్రామాల్లో గ్రామాల్లో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దాసరిపల్లిలో 41 రోజుల పాటు ఆంజనేయస్వామి మాలధారణ చేసిన భక్తులు ఇరుముడి ధరించి శ్రీశైలం యాత్రకు తరలివెళ్లారు. శాఖాపూర్ సీతారాంపల్లి చిత్రపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలతో పాటు విగ్రహ ఊరేగింపు నిర్వహించారు. జడ్చర్ల పట్టణంలోని పాతబజార్, పారిశ్రామికవాడ, నిమ్మబాయిగడ్డ, నాగసాల గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి నిర్వహించారు. నాగసాల హనుమాన్ మందిరం నుంచి శోభాయాత్రను ప్రారంభించారు. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండ సీఐ కమలాకర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## లింగమయ్యా.. వస్తున్నామంటూ

# భక్తుల సాహస యాత్ర



## నమ్మించి నట్టేట ముంచారు



**పెబ్బేరు, నవభూమి,:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన మాటలను ప్రజలు నమ్మి మోసపోయారని మాజీ మం త్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రజతోత్సవ సన్నాహక కార్యక్ర మంలో భాగంగా శనివారం వనపర్తి జిల్లా పెబ్బేరులో ఉమ్మడి మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి ఎమ్మెల్యేగా మేఘారెడ్డి గెలిచిన వెంటనే సంత స్థలం తెస్తానని హామీ ఇచ్చి మరిచారన్నారు. బీఆర్ఎస్ హయాంలో 21 మెగావాట్ల విద్యుత్ ఉన్నప్పుడు రెప్ప పాటు కూడా కరెంట్ పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన త ర్వాత 23మెగావాట్ల విద్యుత్ ఉన్నప్పటికీ కరెంటు ఉండటం లేద న్నారు. నాపై కొన్ని దుష్ట శక్తులు దుష్ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలిచారన్నారు. మంత్రిగా ఉన్నప్పుడే పెబ్బేరు, ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రతిపాధనలు పంపామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వాటిని అమలు చేయాలన్నా రు. సాగునీరుపై ముందుచూపు లేకుండా యాసంగిలో పంటలు వేసుకో వాలని చెప్పి, ఇప్పుడు సానుభూతి చూపితే పంటలు పండవని ఎద్దేవా చేశారు. 27న జరిగే రజతోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అ?ధ్యక్షుడు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, వనం రాములు యాదవ్, విశ్వరూపం, రాజశేఖర్, రమేష్, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కనుల పండువగా శోభాయాత్ర

**నారాయణపేట, నవభూమి,:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం రాత్రి నారాయణపేటలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర కనుల పండువగా కొనసాగింది. శోభాయాత్రలో శ్రీరామ జయరామ జయ జయరామ, పవనసుత హనుమాన్‌కి జై అంటూ భక్తులు నినదించారు. బారంబావి నుంచి హనుమాన్ ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం శోభా యాత్ర కొనసాగింది. కార్యక్రమంలో రాంబాబు, రాజ్‌కుమార్ రెడ్డి, సత్యయాదవ్, గందె చంద్రకాంత్, అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మురళీభట్టడ్, చెన్నారెడ్డి, నందునామాజీ, వెంకట్రాములు, కన్న శివకుమార్, డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, పోషల్ రాజేష్, దూస సీతారాము లు, వెంకటయ్య, ప్రసాద్‌శెట్టి, ప్రవీణ్, శ్రావణ్, వెంకటేష్, రవికుమార్‌గౌడ్, వెంకటేష్ గౌడ్, మణిశంకర్, శ్రీకాంత్, సందీప్, కోట్ల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జ్యూస్, నీటి బాటిళ్ల పంపిణీ చౌక్‌బజార్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ.సలీం హనుమాన్ శోభాయాత్రకు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. హాజరైన భక్తులకు జ్యూస్, నీటి బాటిళ్లు పంపిణీ చే శారు. హిందూముస్లింలు సోదరభావంతో పండుగలు జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డి, సరాఫ్ నాగరాజ్, గం దెచంద్రకాంత్, కోట్ల రవీందర్‌రెడ్డి, మధుసూ దన్‌రెడ్డి వెంకుగౌడ్, సతీష్‌గౌడ్, యూసుఫ్‌తాజ్, ముర్తుజా చాంద్, అద్నాన్, తాజుద్దీన్, కుంటిమారి అశోక్ తదితరులున్నారు.



### లింగమయ్యా.. వస్తున్నామంటూ

# భక్తుల సాహస యాత్ర

**అచ్చంపేట, నవభూమి,:** దట్టమైన అభయా రణ్యంలో రెండు కొండల నడుమ 1000అడుగుల లోతులో కొండ గుహలో ఉన్న మహిమాన్విత లింగమయ్యస్వామి చైత్ర పౌర్ణమి రోజున దర్శించుకుంటే తమ కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. శుక్రవారం రాత్రి తెల్లవారుజామునుంచి శని వారం రాత్రి వరకు పౌర్ణమి ఘడియలు ఉండటంతో ఆ సమ యంలో స్వామిని దర్శించుకోవాలన్న తపనతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రనుంచి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో నల్లమల అ భయారణ్యం భక్తజన సంద్రంగా మారింది. ఈ నేపథ్యంలో స్వామి దర్శనం కోసం కిలో మీటర్లమేర భక్తులు వేచిచూడాల్సి న పరిస్థితి. లింగమయ్య దర్శనం కోసం 6నుంచి 8గంటల సమయం పట్టింది. సలేశ్వర జాతర ెలిపారు. పరహాబాద్ నుంచి 18కిలో మీటర్ల దూరంలో ఉన్న రాంపూర్ పెంట వరకు కిలో మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోవడం తో భక్తులు కాలినడకన స్వామి దర్శనం కోసం రావాల్సివస్తుం ది. భక్తుల ఆకలిదప్పికలు తీర్చేందుకు మోకాళ్లకుర్వ సమీపం లో మణికంఠ, కృష్ణసేవా సమితి, గాజుల అంబయ్య, శామల ట్రస్ట్ ,శ్రీనివాస చార్టబుల్ ట్రస్ట్, గంగపుత్ర సంఘం, తదితర స్వచ్ఛంద సంస్థలు భక్తులకు పండ్లు, ఫలహారాలతో పాటు రాగిజావ, మజ్జిగ, అన్నప్రసాదాలను అందజేశారు. బండరాళ్లే భక్తుల పట్టుపాన్పులు స్వామి దర్శనం కోసం కొండ కోనలు దిగుతూ ఎక్కుతూ బండరాళ్ల నడుమ అతికష్టం మీద వస్తున్నాం లింగమయ్య అంటూ ఊతకర్ర చేతబట్టి భక్తులు సాహసయాత్రను సాగించారు. మార్గ మధ్యంలో అలసిపోయిన భక్తులు బండరాళ్ల మధ్యనే ఆదమరిచి నిద్రిస్తూ సేదతీరుతూ... మళ్లీ తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. మీడియా, సోషల్ మీడియా విస్తృత ప్రచారం సలేశ్వర ఉత్సవాల గురించి మీడియాతో పాటు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారంతో దక్షిణ అమర్‌నాథ్ యాత్రగా పిలువబడుతున్న సలేశ్వర లింగమయ్య యాత్రకు భక్తులు, పర్యాటకులు పెద్ద ఎత్తున తరలిరావడంతో నల్లమల రహదారుల వెంట జనజాతర నెలకొన్నది.



వాహనాలు బారులు తీరాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా 300మంది పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. యాత్రలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్యబృందాలు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. స్వామి దర్శనం కోసం కష్టమైనా ఇష్టంగా వెళుతున్నాం ప్రియదర్శిని మహబూబ్‌నగర్ నల్లమల అడవులలో వెలసిన సలేశ్వరుడిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయన్న నమ్మకం. స్వామి దర్శనం కోసం ఎంతటి కష్టమైనా ఇష్టంగా వెళుతున్నాం. ఈ ఏడాది భక్తులు పెద్ద ఎత్తున్న తరలిరావడంతో కొంత ఇబ్బంది ఏర్పడింది. సలేశ్వర క్షేత్రం మొదటిసారి చూస్తున్నాం అశోక్, ఎడివెల్లి గ్రామం, కర్ణాటక మాది కర్ణాటక రాష్ట్రం గుల్బర్గ సమీపంలోని ఎడివెల్లి గ్రామం సలేశ్వర క్షేత్రం గురించి మీడియా ద్వారా తెలుసుకున్నాం. మొదటిసారిగా స్వామి దర్శనం కోసం వచ్చాం. అడవి ప్రాంతంలో ప్రయాణం చేస్తుంటే ఎంతో ఉత్తేజం ఉంది. స్వామి దర్శనం బాగానే అయింది. ఇక్కడి నుంచి ప్రతిసారి రావాలనుకుంటున్నాం.

# స్వచ్ఛత ఏదీ?

**పాలమూరు, నవభూమి, :** పాలమూరులో స్వచ్ఛతకు బీటలు వారుతున్నాయి. పట్టణ పరిశుభ్రతే లక్ష్యంగా మునిసిపల్ సిబ్బంది ప్రజల నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి ఊరి బయటకు తరలిస్తున్నారు. మైకులు, ఇతర ప్రచార సాధనాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మరోవైపు తిరుమల దేవునిగుట్ట (టీడీ గుట్ట) వార్డులో జనావాసాల మధ్యనే ప్లాస్టిక్ వ్యర్థాల కొనుగోలు కేంద్రాలు నెలకొల్పడం ఇబ్బందిగా మారింది. అక్కడ గుట్టలు, గుట్టలుగా పోగైన చెత్త రోగాలకు కారణమవుతోందని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ పాలమూరు అనే నినాదాలతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి ఎమ్మెల్యే, కౌన్సిల్, మునిసిపల్ అధికారులు నిత్యం కృషి చేస్తున్నారు. అయినప్పటికీ టీడీగుట్ట రైల్వేగేట్



నుంచి రెండు సడాకుల (కోయిలకొండ ఎక్స్‌రోడ్డు) వరకు రోడ్డు వెంబడి వ్యాపారులు ప్లాస్టిక్ వ్యర్థాల కొనుగోలు కేంద్రాలను విచ్చలవిడిగా ప్రారంభించారు. వీరికి మునిసిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. రైల్వేగేట్‌కు పక్కనే జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఉన్నప్పటికీ చెత్తను కుప్పలుగా పోస్తున్నారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యం పాడవుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరికి దూరంగా చెత్త, పాత ఇనుప సామగ్రి కొనుగోలు కేంద్రాలు ఉండాలి. కానీ కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు వ్యాపారుల నుంచి మామూళ్లు తీసుకుని వారిని పట్టించుకోవడం లేదు. కాలనీ యువకులు మాత్రం మునిసిపల్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. చెత్తను వేరు చేయగా మిగిలిన వాటిని కాల్చే సమయంలో భరించలేని దుర్వాసన వస్తోంది. దీంతో క్యాన్సర్, టీబీ, ఇతర రోగాలు వస్తాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన చెత్తకేంద్రాలను ఊరి చివరకు తరలించాలని కోరుతున్నారు. ఈ మధ్య అటునుంచి వెళ్తున్న కలెక్టర్ ప్లాస్టిక్ సేకరణ కేంద్రాన్ని చూసి ఇదేమిటిని ప్రశ్నించారు. అయినప్పటికీ అక్కడి నుంచి కదలటం లేదని కాలనీవాసులు, యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.